ఆకలి మంటలు

గోపి

ఆకాశంలో కంటూ పెరిగిన చెట్లకిందినుండి జీప్ నిదానంగాపోతోంది. ఆపక్క-ఈపక్క వెదురుపొదలు ఆకులురాల్చిమోడుల్లాగా ఉన్నాయి. అక్కడక్కడ ఉన్నతునికి చెట్లుమాత్రం ఎర్రటిఆకులతో ఇప్పుడిప్పుడే చిగురుస్తున్నాయి. ఆకాశం జేగురురంగు నుంచి నీలంలోకి, నీలంనుండి నల్లరంగులోకి మారుతోంది. జీప్ ఇంజనుశబ్దం తప్ప ఏ అలికిడిలేదు.

జీప్‌లో సర్కిల్ ఆఫీసరు (కాగితపుమిల్లు ఏరియా ఆఫీసర్) నారాయణరావు గుండెవేగంగా కొట్టుకోగా దిగాలుపడికూర్చున్నాడు, ఆలోచనలతో తలపోటుగాఉంది. గంటకుపైన్నే ప్రయాణంచేయబట్టి, జీప్‌కుదుపులకు ఒళ్లంతా నెప్పిగాఉంది. జీర గొంతుతో తనకుమాత్రం సగంతెలిసి, సగంతెలియనట్టి రాజస్థానీ హిందీలో మేనేజరు అన్నమాటలు ఎంతవద్దనుకున్నా పదేపదే గుర్తుకు వస్తున్నాయి, ఆమాటలనుంచి నారాయణరావు గ్రహించింది. "చీకటోళ్లో-ఆకటోల్లో-నాకనవసరం- మనకుప్రొడక్షన్ కావాలి. వెదురు అరణ్యాలల్లోకాకుండా స్వంతకమతాల్లో ఉంటుందా? ఆదేమన్న

కావడం అనే సూత్రం పని చేయడంలో చాలా ముఖ్యమైన అంశం. ఇలా విచ్ఛిత్తి ప్రక్రియ ద్వారా వచ్చిన మేధావులు కార్మికవర్గ విప్లవంలో అగ్రగామిపాత్రనీ, ప్రధాన ప్రచార ప్రభావపాత్రనీ నిర్వహిస్తారు. క్రమంగా అనేక సంక్షోభాల పరంపరలతోనూ, కార్మిక వర్గసమిష్టి పోరాటాల వల్లా బూర్జువావర్గం పతనం అవుతూ కార్మిక వర్గాన్ని శ్రమశక్తిని అమ్ముకొని బతికేస్థితిని కూడా లేకుండా చేస్తుంది. బూర్జువావర్గం పాలకవర్గంగా అర్హతని కోల్పోతుంది. బూర్జువావర్గం ఉత్పత్తి చేసే వాటిల్లోకల్లా ముఖ్యమైనదేమంటే తనకే మారకులైనవాళ్ళు. కాబట్టి బూర్జువా వర్గపతనమూ కార్మికవర్గ విజయమూ అనివార్యం, ఈ విధంగా 'బూర్జువాలూ-కార్మికులూ' అనే ప్రకాశిక మొదటి భాగంలో మొత్తం వర్గసమాజచరిత్ర, బూర్జువా కార్మికవర్గాల ఆవిర్భావం, వాటి మధ్య వైరుధ్యం తీవ్రతరం కావడం, అంతిమంగా బూర్జువావర్గం పరాజయాన్ని పొందడాన్ని, కార్మికవర్గం విజయాన్ని పొందడాన్ని మార్క్స్, ఏంగెల్సులు అవయవ-అవయవి దృక్పథంతో, భౌతికగతితర్క వస్తుగత సూత్రాల్తో నిరూపించారు. పునాదినీ ఉపరితల అంశాల్నీ ఒక అవయవిగా (organism) ఒక మహత్తర చారిత్రిక సందర్భాన్ని లవలేశం కూడా విస్మరించకుండా ప్రపంచ ప్రజల ముందు నిలిపారు

(ముగింపు వచ్చే సంచికలో)

చెరుకుగడలా? నో.... అడివినుంచి వెదురు మన కంపెనీకి రావాల్సిందే. ఎట్లాగో అట్లాగా తెచ్చేందుకే. ఆభాగ్యానికే, నీకుజీప్‌డ్రైవరునిచ్చింది. అసమర్థులుగా మనల్ని కంపెనీ తలచిందంటే సమర్థుణ్ని పెట్టుకుంటుంది. అర్థమైనట్టేనా?" "తత్తరపడుతూ "సార్ వాళ్లు సమ్మెచేస్తున్నారు, కూలిరేటు...." నారాయణరావు నసిగాడు. "కూలీలు సమ్మెలు చెయ్యకుండా- ఏగందరగోళంలేకుండా వెదురు కంపెనీకి వొచ్చిపడితే, నీ,నా అవసరమే ముంటుంది.? కనుక నిరుడే మనంకూలిరేటుపెంచాం- ఈసారిపెంచదలుచ లేదు. ఎట్లాటాకిల్ చేస్తావోనీయిష్టం. ఇఫ్‌యూ వాంట్ వికెన్ టేక్ ది హెల్ప్ ఆఫ్ పోలీస్" (నీకుకావాలంటే మనం పోలీసుల సహాయం తీసుకోవచ్చు.)

నారాయణరావుకు పోలీసులతో పని జరుగదనితెలుసు, బహుశా మేనేజరుకు తెలిసుండాలా.... సింగ్ ఏరియా ఆఫీసర్ అనుభవం ఉండనే ఉన్నది. ఇంట్లోకొచ్చి చిత్తు చిత్తుగా తన్నిపోయారు. ఏపోలీసు అడ్డంరాలేదు. పైగా కొండలల్లో దళాలు తిరుగుతున్నట్లు రోజుకో వార్తవస్తోంది.

ఎదురుగా లారీరావడంతో డ్రైవరు జీప్‌కుబ్రేక్‌వేశాడు తన ఆలోచనలకు బ్రేక్ పడింది.

"నమస్తేసార్" లారీడ్రైవరు క్లీనరు ఒక్కసారిగాఅన్నారు,

"ఆఁఏవిఁటోయ్ కూపీకాడ కూలోళ్లున్నట్టేనా?"

"ఆళ్ల దెయ్యాలనాగ ఆన్నుంచి కదల్టంనేదండీ బాబో! మీరొత్తారని సూత్త న్నారుబాబో- బాబో, ఏంజెప్పనండీ! ఆళ్లమునుపటిఎర్రి ఎధవలుకాదండి. లిటిగేసన్లు తీత్తన్నారండీ.! లెక్కలుకడత్తన్నారండీ!" డ్రైవరు తలగోక్కుంటూ ఇంకా చాలా చెప్పాలనుకున్నాడు, ఎందుచేతో సమయానికి గుర్తురావడంలేదు.

మాగిన చింతపండులాగున్నక్లీనరు- "కానండీ- ఆళ్ళకుసీకటోల్లు సానా ధైర్యం చెప్పినట్టున్నదండీ.... సిక్కోలుఇద్దెంకాన్నుంచి కంపినీ కూలోడుదాకా పాటలు పాడ్తన్నారండి." అందింఛాడు ఆపాటలుబాగానే ఉన్నట్టు క్లీనరునల్లటిముఖంలో పిసరంత వెలుగు కన్పిస్తోంది.

"లారీనివెనక్కితిప్పు" నారాయణరావు అన్నాడు.

"లోడింగ్ నేదుకదండీ! అటో యిటో తేలేదాకా లారీలొత్తే అంటించేత్తామని మీ కంపెనీ మేనేజరుకు చెప్పమన్నారండీ- సూడవోతే అన్నంతపనిసేసేవోళ్లలాగే ఉన్నారండీ-"

"నీకే చెప్పేది!" నారాయణరావు కోపంగాఅన్నాడు.

"అయ్‌బాబోయ్- ఆఫీసర్‌గారు యమకోపంగా ఉన్నారు." క్లీనర్, అన్నాడు. డ్రైవరు గొణుగుతూ లారీతిప్పాడు.

చుక్కలు మినుకు మినుకుమంటున్నాయి. పక్షిఏదో అడవిలో ఎక్కడో కూస్తోంది. జీప్‌లైట్లువేశాడు డ్రైవరు.

సమ్మె మొదలుపెట్టి పదిరోజులయ్యింది. మూడు డివిజన్లలో సమ్మె ఉధృతంగా ఉన్నది. అంటే ఈపదిరోజులనుండి మూడు డివిజన్లనుంచి ఒక్కలారీ అన్నా వెదురు కంపెనీకిపోలేదు. ఖాళీలారీలుతప్ప లోడున్నమాటలేదు. రోజులారీలు పంపుతూనేఉన్నారు. ఇదికొత్త అనుభవంకాదు. గత రెండుమూడు సంవత్సరాలనుండి ఇట్లా జర్గుతూనే ఉన్నది. 'లెవీ' డివిజనుకు ఇంతని తెలిసేది- మళ్ళీ మామూలుగా పని నడిచేది-వీళ్ళువాళ్ళలాగాలేరు. లెవీసంగతి లేనేలేదు. వార్తలను బట్టి ఇది ఇంకో పార్టీ అని తెలుస్తోంది.... పోనీ క్యాంపులు పెట్టిద్దామంటే- వెదురుపనే నడిచేటట్లులేదు. జనం వాళ్లమాటేవింటున్నారు.

"కూపీ దగ్గరకొచ్చాంసార్!" నారాయణరావు ఉలిక్కిపడ్డాడు. ముందు లార్డీ ఆగిఉన్నది. అప్పుడే డ్రైవరు, క్లీనరు దిగిపోయారు, హెడ్‌లైట్ల వెలుతురులో ఎక్కడికక్కడ వెదురుకుప్పలు పడున్నాయి. లారీల అచ్చులున్నాయి. కుడివేపు కొంచెందూరంలో నెగడు మండుతోంది. వెదురు చిటపటలాడటం అక్కడికి విన్పిస్తూనే ఉన్నది. లారీని జీప్‌ను చూసికూడ కూలీలురాలేదు. ఇదే ఇంకోసారైతే ఈగలలాగా ముట్టూ మూగిపోయి ఎన్నో కోరికలు విన్నవించుకునేవారు.

నారాయణరావు బ్యాటరీలైటు తీసుకొని డ్రైవర్లిద్దరు, క్లీనరువెంటరాగా నెగడు దగ్గరికివెళ్లాడు. ఒకయువకుడు వెదురుకుప్పలమధ్యనుంచి లారీ, జీప్‌ల దగ్గరికొచ్చి పోలీసులను వెంటతెచ్చారేమోనని చూసివచ్చాడు, అటునుంచటే కొండపై భాగంకేసి పరుగెత్తాడు.

"ఇన్నాళ్లకు మేం సచ్చావో, బతికావో సూసిపోదావని ఒచ్చావా బాబో." నల్లగా వెదురు పుల్లలకు చర్మంఅతికినట్లుగా చీదర చీదరగా, ఆకలి ఆకలిగా ఉన్న ఒక ముసలివాడన్నాడు.

"మనం సప్తేకూలోలు కరువా?" అన్నాడింకో యువకుడు."

నారాయణరావు ఏమనకుండా పక్కనే ఉన్న వెదురుతుప్పకొరిగి విల్చున్నాడు. అందరిముఖాలు మంటవెలుతురులో ఎర్రెర్రగా మండుతున్నట్లుగానే ఉన్నాయి.

గిరిజనులు గొణిగారు. ఎటూకాకుండాతిట్టారు. కొంచెంసేపట్లో- "అన్న లొచ్చేసినారు" అన్నాడెవడో. ఒక్కసారిగా కలకలం మంట దగ్గర ఉన్నవాళ్ల ఇరవై మందేకానీ చెట్లకింద డొక్కలకుకాళ్లముడుచుకొని పడుకున్నవాళ్లలేచొచ్చారు. అంతా అరవై పైన్నే ఉంటారు.

"గిరిజన రైతుకూలీ సంఘం వొర్థిల్లాల "
"వెదురుకూలీల సమ్మె వొర్థిల్లాల "
"కంపినోల మొండితనం నశించాల" అనినాదాలు అన్నలేయిచ్చారో, కూలీ లేయిచ్చారో తెలియనంతగా అందరు ఏక కంఠంతో అరిచారు.

నారాయణరావుకు అట్లావొచ్చే అయిదుగురు యువకులను, వాళ్ళ చేతుల్లోని తుపాకులను- ఒకస్త్రీని- ఆమెచేతిలోని తుపాకిని చూసేసరికి సన్నగా వొణుకు ప్రారంభమయ్యింది- అనినాదాలు వింటుంటే ముచ్చెమటలు పోశాయి.

వచ్చిన వాళ్ల పాదాలు దుమ్ముకొట్టుక పోయిఉన్నా - ముఖాలమీద అలసట కన్పిస్తున్నా శాంతంగానే ఉన్నట్టనిపించింది ఒకడెవడో సందెడు వెదురు నరికి నెగడిలో వేశాడు - మంట గుప్పున లేచింది. వాళ్లవెనుక కూలీలు నిల్చున్నారు.

"మా'డిమాండ్సు'కు మీరు ఒప్పుకున్నట్టేనా?" దళకమాండర్ అన్నాడు.
"ఆలెక్కడ ఒప్పుకుంతలు బురదల బుగ్గిలమనం నిలుసున్నం. అలుఒడ్డు మీనున్నరు" ఒకతొర్రివాడు అన్నాడు.

"కాదురారే! అలు సిమ్మెంటు బంగుళాల ఉంతరు. మనం అడివిన-సీలనక -ఎండనక-వెదురు నరుకుతన్నం." ఇంకొకడు అందించాడు.

"మీరట్లామాట్లాడ్తె ఏంజెప్పనండీ-ఒప్పుకున్నారంటేన్యాయంగా పోవాల- విరుడు పెంచాంకదండీ — ఇట్లాప్రతి సంవత్సరం పెంచుతూపోతుంటే దానికి అంతెక్కడండీ — మీరుఆలోచించాల — మాకంపినీ ఉన్నంత కాలం కూలీలుంటారు కదండీ—కూలీలున్నంత కాలం మీరుంటారు కదండీ—కనుక మనం విడిగా కూర్చుండి

సెటిల్ చేసుకుంటే మంచిదేమో' నారాయణరావు ఎండి పోతున్న గొంతును ఉగ్గబట్టుకొని— మేము 'లెవీ' యిస్తామని అర్థం వచ్చేలాగా అన్నాడు.

దళకమాండర్ ముఖం మారిపోయింది. "ఆదొంగవ్యవహారాలు బాబు మాటలు వొద్దు ఏదైనా కూలీలముందే జరగాలి. పోయిన సంవత్సరం 4 రూ. లకు 8 డిమాండుచేస్తే 5 రూ.లకు పెంచారు. ధరలుఎట్లా పెరిగాయి? మీకాగితానికే పోయిన సంవత్సరమున్న రేటు ఈ సంవత్సరంఉన్నదా!"

"మరింక మీయిష్టమండీ-మామేనేజుమెంటుమాట చెప్పాను " నారాయణరావు గొంతులో ఇంకోమాట అట్లాగేఉండిపోయింది.

"ఇదిగిట నువ్వు చెప్పొచ్చినావాబావో(ఈన బెల్లంలోకత్తి, మనం కడుపు కాలున్నాం అలు బాగాతిని బొజ్జలుపెంచున్నారు. మరంద్చేత ఆలకు సెగతాకాల. అప్పుడుగాని దారికిరారు." ఒక యువకుడు అన్నాడు.

"బెల్లంలకత్తా! ఈన ఇరవైదినాలక్రింద బావో(, మాంచి ఎండపూటనొచ్చాడు ఈడకు-లోడింగు జరుగుతున్నాది. బాబయ్యా నాకు కళ్లకు సీకట్లు కమ్మినినాయి. ఆదినం ఏవీ(తినక పనికొచ్చినాను. మోపెత్తుకొని జారిపడ్డానుబాబో-ఈ ఆపీసర్ బావు లగెత్తుకొచ్చి నాముడ్డిమీద తన్నేడుబాబో-" ఒక ముసలివాడు మందిలోనుండి బయట కొచ్చి చెప్పాడు.

నారాయణరావు ఆ సంఘటన ఎప్పుడో మర్చిపోయాడు, కూలీలను ఆపాటి అదిరించి బెదిరించడం కొత్తగాదు. దళపోళ్లముందు చెప్పాడు ముసలోడు—వాడి ముఖంలో ఏముందో చూడలేక నారాయణరావు తలవాల్చుకున్నాడు.

"గాలి పంకాల కింద పుట్టిపెరిగినోలకి ఏం తెలుసుద్ది మనం వెదురు పంపుతె ఈబాబు సూటుబూటులేసుకొని తిరు - తన్నాడు" అన్నాడెవడో!

"అయితే కష్టం సుఖం చెప్పాల్సిందే" అన్నది దళపోళ్ల స్త్రీ ఇద్దరు దళసభ్యులు ఒకవెదురు కట్టఎత్తి నారాయణరావు నెత్తిమీదపెట్టి నడవమన్నారు. అవమానంతో నారాయణరావు తలవాలిపోయింది. బరువు ఆపలేక కిందపడ్డాడు. ఒళ్లంతా దుమ్ముకొట్టుకపోయింది. కూలీల ముఖాల్లో చెప్పరానంత సంతోషం.

నారాయణరావును లేపినిలుచుండబెట్టారు. "మీయాజమానులతో కూలీలు చెప్పానంతశ్రమ పడుతున్నారని చెప్పు-అడవిలో ఎండలో, వానలో, చలిలోఎండి, నాని చీకిపోతూ మీయజమాని కోట్లలాభానికి కారణమౌతున్నారని చెప్పు." దళకమాండర్ అట్లా మాట్లాడుతుండగానే జీప్, లారీ తగలబడుతూ పెద్దమంటలులేచాయి.

దళనాయకుడు "చెప్పు-వీళ్ళ ఆకలితో, దరిద్రింతో ఇన్నిరోజులు అలమటించారని చెప్పు, మీభయంకరమైన దోపిడీకి విసిగిపోయి తిరగబడ్డారని చెప్పు. కూలీ రేటు 10 రూ॥ రోజుకు పెంచకుంటే రాజమండ్రిదాకావస్తారని చెప్పు. అదిగో ఆలారీ జీప్‌లని కాల్చినట్లే- నువ్వుకూలీలమీదదౌర్జన్యం చేశావో, పోలీసులని తెచ్చావో ఆమంటల్లోకి నిన్నూ వాళ్ళనీ విసిరేస్తాం తెలిసిందా? శ్రామికులను గౌరవించడం నేర్చుకోండి- నీషోకుకు- నీసౌఖ్యానికి ఈ కూలీలనెత్తురే కారణమని గుర్తుంచుకో." దళనాయకుడు వెలుగు రాసినగొంతుతో చెప్పుతూనే ఉన్నాడు.

మందిలోనుంచి అక్కడికి వెళ్ళినిప్పుపెట్టిన దాదాపు పదిమంది "మేం పది రోజులనుంచి అడవిలో సమ్మె చేస్తుంటే పట్టలేదుగదా! ఇప్పటికైనా మేం ఆకలితో కోపంగా ఉన్నామని చెప్పండి." అరుస్తున్నారు.

డ్రైవర్ ఏదో గొణిగాడు-ఇద్దరు డ్రైవర్లు క్లీనరు పక్కననడుస్తుండగా నారాయణరావు వెనక్కిమరలాడు. చిటపటలాడుతూ సుళ్ళు తిరుగుతూ మంటలు-కూలీల కళ్లల్లో ఆకలిమంటలు- అడవంతా వెలిగిపోతుండగా ఆకాశంలోకి నాలుకలు చాస్తూ మండుతున్నాయి.

వెలువడినవి:

మహారాష్ట్రి కొండకోనల్లో ఊపిర్లు పోసుకుంటున్న

రగల్ జెండా పాటలు

(హిందీ తెలుగులిపితో గోండు భాషలో)

56 పేజీలు 150 పైసలు

జనంగుండెల చప్పుళ్ళు

జననాట్యమండలి పాటలు

(ఆఫ్‌సెట్ ప్రింటింగ్ లో

3 రూపాయలు

ప్రతులకు :— పీస్ బుక్ సెంటర్, 4-5-421

సుల్తాన్‌బజార్, హైదరాబాద్—500 001